
మనం
కడప | అన్నమయ్య

# 5 ఏళ్ల లోపు పిల్లలకు పోలియోచుక్కలు తప్పనిసరిగా వేయించండి

**జనసేన రాజంపేట పార్లమెంట్ యువనాయకులు కొరముట్ల హరి**



.రాజంపేట జూన్ 27(మనం న్యూస్)
నేడు, ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు, పుట్టిన శిశువుల నుండి 5 ఏళ్ల లోపు పిల్లలకు పోలియోచుక్కలు తప్పనిసరిగా వేయించాలని. జనసేన రాజంపేట పార్లమెంట్ యువనాయ కులు కొరముట్ల హరి పిలుపునిచ్చారు. స్థలం: మీ సమీప ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలలో లేదా పోలియో బూత్‌లలో పిల్లలకి పోలియో చుక్కలు వేయబడును.





# శరవేగంగా విబిజి రాంజీ గ్రామీణ ఉపాధి హామీ ప్రారంభోత్సవ పనులు

**చరిత్రలో నిలిచిపోయేలా సభ ను నిర్వహిస్తాం: శ్రీ ముక్కారూపానంద రెడ్డి**

**పటిష్టమైన భద్రత, సర్వాంగ హంగులతో సభను జయప్రదం చేయాలి**




రైల్వే కోడూరు మనం న్యూస్ జూన్ 27
తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని ఓబులవారిపల్లి మండలం ముక్కవారిపల్లి పంచాయతీ మంగంపేట నందు జూలై రెండవ తేదీన జరగనున్న వి బి జి రాంజీ గ్రామీణ పథకం ప్రారంభోత్సవం కార్యక్రమం సందర్భంగా ఎప్పటికప్పుడు జిల్లా అధికార యంత్రాంగం డేగ కన్ను వేసి మరి పరిశీలిస్తుంది. ఈ నేపథ్యంలో శనివారం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ మరియు పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ ఎస్పి సుబ్బరాయుడు పలు శాఖ అధికారులు తో కలసి రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇన్చార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి మరియు రైల్వే కోడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సంయుక్తంగా కలిసి సభ నిర్వహించే ప్రదేశం మరియు వీఐపీ పార్కింగ్, ప్రజలకు ఇబ్బందుల తలెత్తకుండా వారికి అన్ని వసతులు ఎలా సమకూర్చాలి అనే విషయాల పైన కూలంకషంగా చర్చించి, అంతేకాకుండా కేంద్ర మంత్రులు మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి , డిప్యూటీ సీఎం రానున్న సందర్భంగా పటిష్ట బందోబస్తు మరియు హెలిపాడ్ కి సంబంధించి విషయాలను బ్లూ ప్రింట్ ద్వారా పర్యవేక్షించి సంబంధిత అధికారులతో చర్చించి ఎక్కడ ఎవరికి ఇబ్బందులు తలెత్తకుండా సభను విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పలు శాఖ అధికారులు, చీణూ కూటమి నాయుకులు పాల్గొన్నారు.



# దర్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి మనం న్యూస్ జూన్ 27: పవిత్ర మొహర్రం సందర్భంగా రాయచోటి పట్టణం చీ+ూ కాలనిలో నిర్వహించిన హజ్రత్ సుల్తానుల్ ఖాద్రి బాబా మొయినుద్దీన్ హసన్ చిష్తీ గరీబ్ నవాజ్ దర్గా షరీఫ్ ఉరుసు మహోత్సవాల్లో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ



పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు శనివారం రాత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక పూజలు (చాదర్ సమర్పణ) నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, రాష్ట్రంలో శాంతి, సామరస్యం, అభివృద్ధి నెలకొనాలని ప్రార్థించారు. అనంతరం దర్గా కమిటీ సభ్యులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబుని ఘనంగా శాలువాతో సన్మానించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, దర్గా కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ హనుమాన్, లక్ష్మణ, సీత సమేత రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొన్న ముక్కా వరలక్ష్మి





చిట్వేలీ జూన్ 27 మనం న్యూస్ ప్రతినిధి: మండల కేంద్రంలోనీ పోల్లపల్లి పంచాయతీ బోయపల్లి గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు శ్రీ హనుమాన్, లక్ష్మణ, సీత సమేత రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం కార్యక్రమానికి రైల్వేకోడూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గ్రామ ప్రజలు రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి కి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చిట్వేలి మండల టిడిపి నాయకులు, యువనేత రాజుకుంట నరసింహ, శివ ప్రసాద్ రాజు, ఉప్పలపాటి వర్మ, యానాది రాజు, పలువురు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# శ్రీ రామ శ్రీ కృష్ణ దేవాలయముల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు జూన్ 27 మనం న్యూస్ :
ప్రొద్దుటూరు పట్టణం గోకుల్ నగర్ – 2 నందు శ్రీ రామ శ్రీ కృష్ణ దేవాలయముల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి గారు,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి .
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య జూా రమణ శంకర్ రెడ్డి,అరటి పండ్ల రమణ,బాతుబోయిన సుబ్బారావు,బుతూరు వెంకట్రామిరెడ్డి, తిప్పిరెడ్డి పల్లె దస్తగిరి,గోపాల్,ఓబుల్ రెడ్డి,టీచర్ రామసుబ్బయ్య,కొర్రపాడు రామసుబ్బయ్య,గోకుల్ నగర్ బ్రహ్మం,కృష్ణాలయం కమిటీ సభ్యులు,గోకుల్ నగర్ ప్రజలు పాల్గొన్నారు.








# మండల సర్వసభ్య సమావేశం

**– రైతులు, ప్రజలు పలు సబ్సిడీ పథకాలు పొందండి.**

**పండ్ల పంటలు, ఇతర పంటలకు ఆర్థిక భరోసాను సద్వినియోగ పరుచుకోవాలి**

**వ్యవసాయ, హార్టికల్చర్, ఉపాధి అధికారులు**

మైదుకూరు, జూన్ 27, మనం న్యూస్:
మైదుకూరు ఎంపీడీవో శ్రీధర్ నాయుడు, ఎంపీపీ థామస్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు ప్రజలకు, రైతులను ఉద్దేశించి పలు కీలక సూచనలు చేశారు. ఎంఈఓ పద్మలత మాట్లాడుతూ, ఈ ఏడాది విద్యార్థులు చదువులో ప్రతిభ కనబరిచారని, ట్రిపుల్ ఐటీలో ఐదుగురు విద్యార్థులు సీట్లు సాధించారని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు ఇప్పటికే దుస్తులు, పుస్తకాలు, ఇతర మెటీరియల్ పంపిణీ పూర్తయిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్పించి ప్రభుత్వ పథకాలు పొందాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ, పీఎం కిసాన్, సుఖీభవ, ప్రభుత్వ సహాయం రైతుల ఖాతాల్లో జమ కావడంతో ఈ సీజన్‌లో పంట పెట్టుబడికి భరోసా లభిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలు అందాలంటే ప్రతి పంట యాప్‌లో నమోదు తప్పనిసరి అని స్పష్టం చేశారు. రైతు పండించే పంటకు ఎంత ఎరువు అవసరమో వ్యవసాయ అధికారులు సూచిస్తారని, అంతవరకే ఎరువులు అందుతాయని తెలిపారు.హార్టికల్చర్ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ, జూన్–జూలైలో పసుపు సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని, రైతులంతా యాప్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. మామిడి, చీని, నిమ్మ, దానిమ్మ, సపోటా, నేరేడు, ఆయిల్ ఫామ్, వెదురు, టెంకాయ తదితర పంటలకు ఉపాధి హామీ ద్వారా లేదా ప్రభుత్వ సబ్సిడీలు ఉన్నాయని, వివరాలకు అధికారులను సంప్రదించాలన్నారు. పశు సంరక్షణ అధికారి గురువు రెడ్డి, చైతన్య మాట్లాడుతూ రైతులు, గొర్ల పెంపకం దారులకు పలు సూచనలు చేశారు.ఐసీడీఎస్ శ్రీదేవి మాట్లాడుతూ, పొదుపు సంఘాలకు ప్రభుత్వం అనేక విధాలుగా సహాయం అందిస్తోందని, బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తోందని తెలిపారు.రెవెన్యూ ఎలక్షన్ అధికారి డీటీ చంద్రకళ మాట్లాడుతూ, మండలంలో రెవెన్యూ సమస్యలు చాలా వరకు తగ్గాయన్నారు. ప్రస్తుతం ఎస్ఐఆర్‌పై బీఎల్‌వోలు ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లకు పత్రాలు పంపిణీ చేస్తున్నారని, వారికి సహకరించాలని కోరారు. ఓట్లు తొలగిస్తున్నారనే అపోహలు వద్దని, ప్రతి ఓటును పరిశీలిస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో ఎస్ఐఆర్‌లో వెనకబడి ఉన్నామని పై అధికారులు ఈ విషయంపై సీరియస్ గా ఉన్నారని తెలియజేశారు. భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో నీటి సరఫరా, ట్యాంకుల పరిశుభ్రత, తుప్పు పట్టిన పైపులైన్లు, శానిటేషన్, ఫ్లోరైడ్ సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు చూస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ నాయుడు, ఎంపీపీ థామస్, నాగేంద్రబాబు, ఎంఈఓ పద్మలత, మండల వ్యవసాయ అధికారి శివశంకర్ రెడ్డి, ఎలక్షన్ అధికారి డీటీ చంద్రకళ, హార్టికల్చర్ రామకృష్ణ, గురువి రెడ్డి, చైతన్య, ఐసీడీఎస్ శ్రీదేవి, జయమ్మ, భరత్ కుమార్ రెడ్డి, మండల అధికారులు, జడ్పీటీసీలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

**గ్రామాలు బాగుపడాలంటే ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అందాలి.**
**అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రజల్లోకి వెళ్లాలి.**

మండల సాధారణ సర్వసభ్య సమావేశంలో పలువురు అధికారులు గ్రామాల రైతులను ఉద్దేశించి పలు పథకాలపై తెలియజేసిన అవి పూర్తిస్థాయిలో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు, పంటలపై సబ్సిడీ, ఉపాధి హామీ లో పొందే సబ్సిడీలను, పారిశుద్ధ్యం, గ్రామాలలో వీధిలైట్లు, విద్యుత్ సమస్యలు, ప్రధాన రహదారుల పర్యవేక్షణ పై పూర్తిస్థాయిలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి కార్యక్రమాలు తీసుకెళ్లడం లేదని ఎస్ ఐ ఆర్ ఓటర్ జాబితా పై బిఎల్వోలు అపోహాలు తొలగించడంలో వెనుకబడి ఉన్నారని ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో ప్రజలకు అందాలంటే అధికారులు ప్రజల మధ్య పని చేయాలని. గ్రామాలలో చిన్న చిన్న రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని పరిష్కరించడం లో వీఆర్వోలు, ఆర్ ఐలు, ప్రజలకు సకాలంలో పనులు చేయడం లేదని రీ సర్వే జరిగే గ్రామాలలో పూర్తిస్థాయిలో ప్రజలకు సమాచారాన్ని అధికారులు తెలపడం లేదని పలువురు అభిప్రాయపడ్డారు.

## గుంజనేరు మరమ్మతు పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి





**టీడీపీ మండల అధ్యక్షుడు ఎంజర్ల నారాయణ రెడ్డి**

పెనగలూరు(జూన్ 27),మనంన్యూస్: బ్రిటిష్ కాలంలో నిర్మించిన గుంజనేరు కట్టడాలు మరమ్మతులకు గురి అయ్యాయని ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పెనగలూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎంజర్ల నారాయణ రెడ్డి సాగునీటి శాఖ అధికారులను కోరారు. శనివారం సాగునీటి శాఖ ఏఈ నాగేంద్ర నాయక్ తో కలిసి గుంజనేరు మరమ్మతు గురైన ప్రాంతాలను ఎంజర్ల నారాయణ రెడ్డి పరిశీలించారు. గతంలో వచ్చిన వరదల సమయంలో మూడు గుంజనేరు చెక్ డ్యామ్ లు మరమ్మతులకు గురయ్యాయని తెలిపారు. చెక్ డ్యామ్ లకు పై బాగాన, దిగువ బాగాన సుమారు 20 కిలో మీటర్లు దూరం నీరు నిల్వ ఉండి దాదాపు 20 వేల ఎకరాల ఆయకట్టు గుంజనేరుకు ఇరువైపులా రైతులకు ఉపయోగ కరంగా ఉంటుందని చెప్పారు. బ్రిటిష్ వారు నీటి నిల్వ, రైతుల కోసం ఎంతో ముందు చూపుతో ఈ చెక్ డ్యామ్ లు నిర్మించినట్లు పేర్కొన్నారు. వర్షాలు పడినప్పుడు ఈ ప్రాంతం ఓ పర్యాటక ప్రాంతం వలె పిల్లలు, పెద్దలు, యువతతో సందడి గ ఉంటుందన్నారు. ప్రస్తుతం మరమ్మతు పనులు చేయడం వలన వర్షపు నీరు నిల్వ ఉంటాయని దీనివలన ఆయకట్టు రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు. ప్రతిపాదనలు తీసుకుని ప్రభుత్వం దృష్టి కి తీసుకు వెళ్ళి నిధులు మంజూరుకు కృషి చేస్తానని ఎంజర్ల నారాయణరెడ్డి తెలిపారు. త్వరలోనే ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని ఏఈ నాగేంద్ర నాయక్ పేర్కొన్నారు. బిజేపీ మాజీ మండల అధ్యక్షుడు ఏటూరి శివ శంకర్ రెడ్డి గుంజనేరు మరమ్మతు ప్రాంతాలను అధికారులకు చూపించారు. మరమ్మత్తు పనులు చేయడం వలన రైతులకు చాలా ఉపయోగ కరమని అధికారులకు చెప్పారు.

## సర్ ప్రోగ్రామ్ పక్కగా నిర్వహించాలి: కొండూరు అజయ్ రెడ్డి



పెనగలూరు(జూన్ 27),మనంన్యూస్:ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగ నిర్వహిస్తున్న సర్ ప్రొగ్రాం ను పక్కాగ నిర్వహించాలని వైసీపీ కడప పార్లమెంట్ పరిశీలకులు కొండూరు అజయ్ రెడ్డి, మండల వైసీపీ బాధ్యుడు కేతా చక్రపాణి తెలిపారు. శనివారం పెనగలూరు, ఎన్ ఆర్ పురం, పొందలూరు, ముద్ర పల్లి, సింగనమల, ఓబిలి పంచాయతీ పరిధిలోని బిఎల్వో, బిఎల్‌ఏ లతో కలిసి ఆయన మాట్లాడారు. బిఎల్వో లు బిఎల్‌ఏ లతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఎక్కడా అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. బిఎల్‌ఏ లకు పలు రకాల సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏటూరి సురేష్ రెడ్డి, గంగి రెడ్డి, కందుల జయరామయ్య, మీగడ ప్రసన్న కుమార్ రెడ్డి, గణపతిరెడ్డి భాస్కర్ రెడ్డి, తిప్పన నాగభూషణం, షహబుద్దిన్, చాంద్ బాషా, లాడెన్, గుండ్లూరు మల్లి కార్జున, పేరం రెడ్డయ్య నాయుడు, రవి



కుమార్ నాయుడు, ఇంతియాజ్, సుబ్బారెడ్డి, మారంరెడ్డి విజయ్ కుమార్ పాల్గొన్నారు

## ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సులు

**ఓటర్ల సందేహాల నివృత్తికి ప్రత్యేక కార్యక్రమాలు : తాసిల్దార్ మురళీకృష్ణ**

పుల్లంపేట, జూన్ 27 మనం న్యూస్ : తిరుపతి జిల్లా పుల్లంపేట మండల పరిధిలోని 45 పోలింగ్ స్టేషన్‌లలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తాసిల్దార్ మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలోని అనుకూలమైన ప్రభుత్వ పాఠశాల లేదా గ్రామ సచివాలయ ప్రాంగణంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశాలకు బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు), రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఓటర్లు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తి చేయడం, ఓటరు జాబితా సవరణలు, కొత్త ఓటరు నమోదు, ఓటరు వివరాల మార్పులు, దరఖాస్తుల సమర్పణ ప్రక్రియపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అలాగే కార్యక్రమానికి హాజరయ్యే ఓటర్ల సందేహాలను సంబంధిత అధికారులు నివృత్తి చేస్తారని, ఓటరు జాబితా ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని వివరాలను అందిస్తామని చెప్పారు. మండలంలోని ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ తమ పోలింగ్ స్టేషన్ పరిధిలో నిర్వహించే అవగాహన కార్యక్రమాలకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ మురళీకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## పోలియో చుక్కలు ఆరోగ్యానికి రక్ష




ముద్దనూరు, జూన్,27, (మనం న్యూస్): నేడు పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పురిటి బిడ్డ నుంచి ఐదు సంవత్సరాలలోపు వయసు కలిగిన ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని వైద్యాధికారిని డా.కరిష్మా తెలిపారు. ఆదివారం నాడు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేశామని 320 మంది చిన్నారులను గుర్తించామని ప్రతి ఒక్కరికి తప్పకుండా పోలియో చుక్కలు వేయడానికి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో 41 బూత్స్ లను ఏర్పాటు చేశామని, మొబైల్ పల్స్ పోలియో కేంద్రాలు పాత బస్టాండు, నాలుగు రోడ్ల కూడలి సమీపంలో మరికొన్ని చోట్ల ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేశామన్నారు. తల్లిదండ్రులు గమనించి పిల్లలకు తప్పకుండా పోలియో టీకాలు వేయించాలని పేర్కొన్నారు. శనివారం పల్స్ పోలియో చుక్కలపై అవగాహన ర్యాలీ చేపట్టి పోలియో చుక్కల వేయించడం వలన కలుగు ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డా. శ్రీకాంత్,సిహెచ్ఓ. ప్రసాద్ యాదవ్, సూపర్వైజర్ రామారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అరుదైన వ్యాధితో బాధపడుతున్న బాలునికి దాతల సహకారం



ముద్దనూరు, జూన్, 27,(మనం న్యూస్): యామవరం గ్రామానికి చెందిన శ్రీ విష్ణు అరుదైన వ్యాధితో బాధపడుతూ చికిత్స కొరకు దాతల సహకారాన్ని పత్రికల ద్వారా కోరడంతో దాతలు స్పందించి చాగలమర్రి మండలంలోని కేఎంఆర్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో బాలునికి ఉన్న (లాడ్ జెనెటిక్ ) అరుదైన వ్యాధిని బెంగళూరు పట్టణంలోని మణిపాల్ వైద్యశాల డాక్టర్లు గుర్తించి సుమారు 36 లక్షల మేర ఖర్చు అవుతుందని చెప్పడంతో కూలి పని చేసుకుని జీవనం సాగించే తల్లిదండ్రులు దాతల సహాయాన్ని కోరారని తెలియజేసి, 71000.రూపాయల నగదును వ్యవసాయ అధికారులు, బ్యాంకు సిబ్బంది, మందుల దుకాణాల యజమానులు,డీలర్స్,సేల్స్ అధికారులు, స్పేర్ పార్ట్స్ దుకాణాల నుంచి, ట్రాక్టర్ షోరూమ్ యజమానులు, మరికొందరు ఆర్థిక సహాయం చేశారని పేర్కొన్నారు. దాతలు ముందుకు వచ్చి ఆ బాలుడు పై దయవుంచి తండ్రి ఓబీగాళ్ళ సాయికుమార్,7207217664, ఫోన్ పే నెంబర్ దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయాలని వేడుకున్నారు. తమ పిల్లవాడి ని ఆర్థిక సహాయం చేసి ఆదుకుంటున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## పరిధిలోని పేరయ్యగారిపల్లిలో అవగాహన కల్పించిన ఎస్.ఐ

సిద్ధవటం జూన్ 27(మనం న్యూస్) : సిద్ధవటం పోలీస్ స్టేషన్ పరిధిలోని పేరయ్యగారి పల్లి గ్రామంలో శనివారం సాయంత్రం గ్రామస్తులకు గ్రామ సభ లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధవటం ఎస్.ఐ పి.హారిక మాట్లాడుతూ సైబర్ నేరాలు ఆన్‌లైన్ మోసాలు, బ్యాంక్ ఫ్రాడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాలు : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అవగాహన కల్పించారు. సామాజిక అంశాలు: చీటింగ్, ఫ్యాక్షన్, సోషల్ మీడియా దుర్వినియోగం వల్ల కలిగే నష్టాలు వివరించారు. మహిళా రక్షణ: 'శక్తి' యాప్ వంటి సాంకేతికతను ఉపయోగించడం మరియు మహిళలకు రక్షణ కల్పించే వివరాలు తెలిపారు. చట్టపరమైన అవగాహన: గ్రామస్తులలో చట్టంపై, గ్రామాల్లో ప్రశాంతతను కాపాడటంపై అవగాహన కల్పించారు



# రైతులకు ప్రభుత్వం 2.లక్షల రుణమాఫీ చేయాలి

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్



చిట్వేలి జూన్ 27 మనం న్యూస్ ప్రతినిధి: తిరుపతి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిట్వేలి మండల సమితి ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన చలో విజయవాడ సంబంధించి ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. డి.హెచ్.పి.ఎస్ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి కటారి గోపాల్. చిట్వేలి మండల పార్టీ నాయకులు తిప్పన ప్రసాద్ మాట్లాడుతూ డా. స్వామినాథన్ కమీషన్ సిపార్సుల మేరకు అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ తో ఈనెల 30 తేదీన రైతు సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో సియం తో జరిపే రాయభార కార్యక్రమంను జయప్రదం చేయాలని ఎపి రైతు సంఘం పిలుపిచ్చింది. రైతులు కౌలు రైతులు రుణ భారం నుండి విముక్తి కావడానికి తెలంగాణా తరహాలో రూ.2లక్షల వరకు రుణాలు మాఫీ చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ ఉధ్యాన హబ్ ప్రకటనకే పరిమితమయిందని , నేడు, మామిడి, బొప్పాయి అరటి ఉల్లి నిమ్మ రైతులు గిట్టుబాటు ధర కోసం ప్రతి ఏటా రోడ్డెక్కే స్థితి కల్పించబడుతోందని తెలిపారు. అన్నదాత కు ఆదుకొనేందుకు 50 సంవత్సరాలు పైబడిన రైతులకు రూ.10 వేలు పెన్షన్ చెల్లించాలని కోరారు పంటల బీమా పథకం అన్ని పంటలకు అమలు చేసి ప్రభుత్వమే ప్రీమియం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఐదు మండలాల్లో రైతులు వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకుతున్నటువంటి రైతులకు వ్యవసాయం మీద లక్షల రూపాయలు ఖర్చుపెట్టినా కూడా ఆదాయం లేని పరిస్థితుల్లో బ్యాంకుల్లో రుణాలు తీసుకొని పంటల మీద పెట్టిన లక్షల రూపాయలు నష్టపోవడం జరిగినది రైతులు లక్షల రూపాయల అప్పులు చేసుకుని పంటల పండగ కష్ట పరిస్థితుల్లో ఉండగా బ్యాంకు వారికి రైతులు అప్పులు కట్టాలని ఒత్తుడు తెస్తున్నారు ఈ ఒత్తిడికి తట్టుకోలేక కొంతమంది రైతులు ఆత్మహత్యకు కూడా పాల్పడే అవకాశం ఉందని అన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం అయినా వెంటనే రైతులు గురించి ఆలోచించి రైతులకు రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం . రుణమాఫీ చేయను పక్షంలో రైతులకు ఆత్మహత్యలు తప్ప మరి ఏమి లేవని అన్నారు. రైతులకు సంబంధించి జూన్ 30న రైతు సంఘం చేపట్టే ఛలో విజయవాడ కు చిట్వేలి మండలం నుండి రైతులు తరలివచ్చి ధర్నాను జయప్రదం చేయవలసిందిగా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామ గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ ముఠానును అరెస్ట్ చేసిన పోలీసులు

### 12 గ్రాముల ఎన్ డి ఎం ఏ, 120 గ్రాముల గంజాయి స్వాధీనం

### యువతను మత్తు బారిన పడేస్తున్న వారిపై ఉక్కుపాదం

### జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల

నెల్లూరు మనం న్యూస్: జూన్ నెల్లూరు జిల్లా; జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాల నిర్మూలనకు జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ సౌజన్య సూచనలతో నెల్లూరు టౌన్ ఏఎస్పీ దీక్ష పర్యవేక్షణలో వేదాయపాలెం పోలీసులు విజయవంతమైన దాడి నిర్వహించి ముగ్గురు డ్రగ్స్ విక్రేతలను అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు నెల్లూరు రూరల్ మండలం సత్యనారాయణపురంలోని ఓ అద్దె ఇంటిపై వేదాయపాలెం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, రెవెన్యూ అధికారులు, వీఆర్ఓల సమక్షంలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి సుమారు 12 గ్రాముల ఎండి ఎంఏ, 120 గ్రాముల గంజాయి, గంజాయి వినియోగానికి ఉపయోగించే ప్లాస్టిక్ బాంగ్, ఓ సి బి రోలింగ్ పేపర్లు, డిజిటల్ వెయింగ్ మెషిన్, అలాగే నగదు లావాదేవీలకు ఉపయోగించిన మూడు స్మార్ట్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మాదక ద్రవ్యాల విలువ సుమారు రూ.25,200/- గా అంచనా వేశారు. ఈ మేరకు వేదాయపాలెం పోలీస్ స్టేషన్‌లో జిటీ.చీశీ.165/2026 కింద ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని, యువత భవిష్యత్తును నాశనం చేసే డ్రగ్స్ ముఠాలపై ఎలాంటి రాజీ లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల స్పష్టం చేశారు. ఈ కేసును ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన వేదాయపాలెం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు, ఏఎస్ఐ మణి, హెడ్ కానిస్టేబుళ్లు సాగర్, ఆనంద్ మరియు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# పల్స్ పోలియో పై అవగాహన ర్యాలీ



తిరుపతి మనం న్యూస్; ఈనెల 28, 29, 30 తేదీలలో జరిగే పల్స్ పోలియోహ్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణనాయక్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వీ.బాలకృష్ణ నాయక్ మరియు రాష్ట్ర ఎన్ వి బి డి సీ పి విభాగం యొక్క డిప్యూటీ డైరెక్టర్ మరియుతిరుపతి జిల్లాపల్స్ పోలియో కార్యక్రమ పరిశీలకులు ఏటి రామనాథరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో తిరుపతి జిల్లా పరిశీలకులు రామనాథ రావు మాట్లాడుతూ ఆదివారం జరగబోవు పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ ఆదివారం నాడు జిల్లా వ్యాప్తంగా 1937 పోలియో చుక్కల కేంద్రాలలో పోలియో చుక్కలు వేస్తారని, సోమ మంగళవారాల్లో సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ సాధారణ టీకాలతో పాటు అదనంగా రెండు పోలియో చుక్కలు వేయించాలన్నారు. ప్రయాణంలో ఉన్నా,ఆసుపత్రిలో ఉన్నా, సమీపంలోని పోలియో చుక్కల కేంద్రానికి వెళ్లి రెండు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కోరారు.తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ భాగస్వాములై పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని కోరారు. ఈ ర్యాలీ డిఎంహెచ్ఓ కార్యాలయం నుండి ఎస్వీ మెడికల్ కాలేజీ వరకు" నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు" "పోలియో చుక్కలు వేయించండి -పోలియో వ్యాధిని నిర్మూలించండి", "రెండు పోలియో చుక్కలు-బిడ్డకు పోలియో వ్యాధి నుండి రక్షణ" లాంటి నినాదాలతో కొనసాగింది. అనంతరం ఎస్వీ మెడికల్ కాలేజీ వద్ద మానవహారం ఏర్పాటు చేసి పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ ర్యాలీలో డి ఐ ఓ డాక్టర్ శాంతకుమారి, డిప్యూటీ డిఎంహెచ్వోలు, ప్రోగ్రాం ఆఫీసర్లు, కార్యాలయం సిబ్బంది, పద్మావతి నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, ఆరోగ్య కార్యకర్తలు,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## యాలి వాహనం నరసింహస్వామి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన గోవిందుడు



చిట్వేలి జూన్ 27 మనం న్యూస్ ప్రతినిధి: మండల పరిధిలోని కంపసముద్రం పంచాయతీ కే.ఎస్ అగ్రహారంలో శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు ఉదయం - ఆస్థాన ఉత్సవం నిర్వహించారు. అనంతరం రాత్రి స్వామివారు యాలి వాహనం నరసింహ స్వామి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో డాన్టు : డస్క్ప్రోగ్రాం





రాయచోటి జూన్ 27(మనం న్యూస్) : వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ క్లబ్, ఇంటర్నేషనల్ రీజియన్ చైర్మన్ మహేష్ , జి లక్ష్మయ్య , ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సూర్య సుబ్బరాజు , ఇంటర్నేషనల్ డైరెక్టర్ వి ఎల్ ఎన్ వి ప్రసాద్ మరియు ఇంటర్నేషనల్ ఆఫీసర్ దరిసా శ్రీనివాసులు శనివారం రాయచోటి పరిసర ప్రాంతాలలో పలు సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు.మొదటగా వీరబల్లి రోడ్డు లోని గోశాల యందు వివిధ రకాల కూరగాయలు ఆకుకూరలు గోవులకు పెట్టడం జరిగినది. ఈ సందర్భముగా క్లబ్ ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఇలాంటి మారుమూల ప్రాంతాల్లోని గోశాల యందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షదాయకమని పేర్కొనిరి.అనంతరం తిరుపతి నాయుడు కాలనీలోని వృద్ధాశ్రమమునందు మెడికల్ కిట్లను అందజేయడం జరిగినది. ఇక్కడ సెక్రెటరీ ఎన్ వి ప్రసాద్ వృద్ధాశ్రమం మెంబర్స్ కి ఆ కిట్లు మరియు బిస్కెట్లు అందజేశారు.తదనంతరం రాయచోటి బాలికల పాఠశాల నందు ఈ సంవత్సరం పదవ తరగతిలో మంచి మార్కులు వచ్చిన పదిమంది విద్యార్థులకు దుష్పాలువలతో సన్మానించడం జరిగినది.ఈ మూడు కార్యక్రమములను వాసవి క్లబ్ వనిత పూర్వపు అధ్యక్షురాలు మాధవి లత మరియు ప్రస్తుత అధ్యక్షురాలు ఉమామహేశ్వరి, సెక్రటరీ జయలక్ష్మి , ట్రెజరర్ శమంతకమణి మరియు మెంబర్లు విజయ, అనిత స్వప్న, మాధవి, నాగలక్ష్మి పర్యవేక్షణలో జరిగినవి.

# వైభవంగ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

# నెమలి వాహనంపై స్వామి ఊరేగింపు





పెనగలూరు(జూన్ 27),మనంన్యూస్:పెనగలూరు వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. శుక్రవారం రాత్రి వడియ రాజుల సంఘం వారు ఉబయదాతలు గ వ్యవహరించారు. వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగ అలంకరించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ పురోహితుడు పమిడికాల్వ చెంచు సుబ్బనరసయ్య స్వామి, ఆలయ పూజారి శేఖర్ స్వామి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. హరికథ కాలక్షేపం కార్యక్రమం నిర్వహించారు. నెమలి వాహనంపై గ్రామ పురవీధులలో స్వామిని ఊరేగింపు చేశారు.

